# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

## సీపీఐకి ఎన్నికల నిధి సేకరణ

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** మచిలీపట్నంలో 100% మంచానికే పరిమితమైన దివ్యాంగుదు ఇంగ్లీష్‌పాలెంకు చెందిన మాదిరెడ్డి శ్రీనివాసరావు సీపీఐ ఎన్నికల నిధికి రూ.1,116 విరాళంగా ఇచ్చారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మచిలీపట్నం సీపీఐ నాయకులు శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు నాలాంటి దివ్యాంగులకు సీపీఐ తమశక్తివంచన లేకుండా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని దానిని గుర్తించి నేను ఉడతా భక్తితో ఈ విరాళాలు అందజేస్తున్నానని శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఔదార్యాన్ని సీపీఐ నాయకులు అభినందించారు.

## తోట మూల విద్యార్థులకు ప్రథమ స్థానం

**విశాలాంధ్ర-పెడన:** మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో తోట మూల విద్యార్థులదే ప్రథమ స్థానం అని మండల విద్యాశాఖ అధికారి వై. వి హరనాథ్ అన్నారు సోమవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో 581 మార్కులతో మండల స్థాయిలో సత్తా చాటిన తోటమూల హైస్కూల్ విద్యార్థిని గ్రీష్మంత్ మహి ని , పాఠశాల నందు 550 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన ఉటుకూరి హేమ నాగ విఘ్నేశ్వరిని మరియు 546 మార్కులతో తృతీయ స్థానంలొ నిలిచిన జ్యోతి స్వరూప లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చింతలపాటి నాగేశ్వరరావు గారు వారి ఉపాధ్యాయ సిబ్బంది తో కలిసి విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి అభినందించారు. అలాగే మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థిని గ్రీష్మంత్ మహి మరియు ఇతర విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల నందు మండల విద్యాశాఖాధికారి శ్రీ హరనాథ్ గారు మరియు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల స్థాయిలో సత్తా చాటిన గ్రీష్మంత్ మహి ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వరరావు గారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వేసవి సెలవులు

**విశాలాంధ-కూచిపూడి :** ఇక చాలు ఇళ్లకు వెళ్లిపోదామా... మరల జూన్ 12న కలుసుకుందామా అంటూ పిల్లలు కేరింతలు కొడుతూ పాఠశాల నుంచి సెలవు తీసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలన్నింటికీ ఈనెల 24 నుంచి సెలవులు ఇవ్వటంతో పిల్లలు ఆనందోత్సాహాలు తో ఎండ వేడి సైతం లెక్కచేయకుండా పేపర్లు చింపివిసిరేసుకుంటూ ఇళ్లకు చేరుకొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం జూన్ 12వ తారీకున మరల అందరం కలుసుకుందామని ఒకళ్ళకొకరు చెప్పుకుంటూ విద్యార్థులు వీడ్కోలు తీసుకున్నారు.

## నకిలీ ఎన్నికల అధికారిపై కేసు

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ ఆర్టీసీబస్టేషన్ లో ఎలక్షన్ ఆఫీసర్నంటూమోసగించి పలవురి వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు. పెనమలూరు కి చెందిన చాట్ల రాజు మొవ్వ బస్ స్టేషన్ లో బస్సు ఎక్కడానికి వచ్చిన ప్రయాణికులు కొల్లూరు రాంబాబు (పెనుముత్స) వద్ద నుంచి 9910 రూపాయలు, పెదపూడి సుబ్బారావు (మొవ్వ) నుంచి ఎనిమిది వందల ఇరవై రూపాయలు అలాగే రాజులపాటి వీర దుర్గారావు నుంచి 470 రూపాయలు బలవంతంగా చేస్తున్న సమయంలో అనుమానంపై అక్కడున్న ప్రయాణికులంతా పట్టుకొని నకిలీ ఎన్నికల అధికారిని పోలీసులకు అప్పగించారు. విచారణ నిర్వహించిన అనంతరం అతనిపై కేసు నమోదు చేసి నోటీస్ అందించారు.

## సత్తా చాటిన బీసీ హాస్టర్ విద్యార్థులు

**విశాలాంధ్ర అవనిగడ్డ :** 10 వ తరగతి ఫలితాల్లో బిసి హాస్టల్ విద్యార్థులు తమ సత్తా చటారని సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఎ దివ్య అన్నారు. మంగళవారం ఆమె సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో అవనిగడ్డ డివిజన్‌కు చెందిన బిసి హాస్టల్ విద్యార్థులు 116 మంది పరీక్షకు హాజరు కాగా 95 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో 500 మార్కులు పైబడి 12 మంది విద్యార్థులు సాధించడం జరిగిందన్నారు. మొత్తం మీద 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని కోడూరు వసతి గృహానికి చెందిన అకిల్ అనే విద్యార్థి 584 మార్కులు సాధించి జిల్లా బిసి వసతి గృహాల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సాధికారిత అధికారి అయిన జి రమేష్ ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. పదవి విరమణ దగ్గరలో ఉన్నప్పటికి అత్యధిక మార్కుల సాధనకు వసతి గృహ సంక్షేమ అధికారి కె లంకేశ్వరరావు ఎంతో కృషి చేశారన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వసతి గృహాలు ప్రారంభించాలని ప్రస్తుత ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు సాధించి ప్రభుత్వ వసతి గృహాల పట్ల ప్రజలకు మంచి అవగాహన కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారులను అభినందించారు.

## మొవ్వ, వక్కలగడ్డలకు అరుదైన గౌరవం

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తున్న కనుపర్తి వెంకటేశ్వరరావు కుమార్తె భావజ్ఞశాయి పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు 597 మార్కులు తెచ్చుకుని రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించుకోవడంపై ఆమె స్వగ్రామమైన మొవ్వలో, జన్మస్థానమైన వక్కలగడ్డలో ఆనంద వెల్లివిరిసింది. ఆ విద్యార్థిని చల్లపల్లి మండలంలోని పాగోలు ఎన్టీఆర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా బోధిహైస్కూల్లోచదువుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. ఆ బాలికనుపలువురు అభినందనలతో ముంచేత్తారు.


**దస్తావేజులు పోయినవి**

నా క్లయింట్ విజయవాడ డోర్ నెంబర్ 11-56-43 కాపురస్తులైన **గోవిందులాల్ తపాడియా (లేట్) వారి భార్య స్వప్న తపాడియాకి** చెందిన **3976/2015** రిజిస్టర్ దస్తావేజు ఎస్ఎస్సి మార్కులిస్టు మరియు న్యూ అసెస్మెంట్ నెంబర్ 1073222117, ఫ్లాట్ నెంబర్ 18 పార్ట్ 19.20.21, ల్యాండ్ సర్వే నెంబర్ 91, న్యూ డోర్ నెంబర్ 21-58-90 న్యూ అసెస్మెంట్ నెంబర్ 129199 డోర్ నెంబర్ 32-9-12 అసెస్మెంట్ నెంబర్ 208157. 204886 దస్తావేజులు **22-4-2024. విజయవాడ నుండి వచ్చి** మచిలీపట్నం బస్టాండ్ నుండి ఆటో ఎక్కి సాయిబాబా గుడికి వెళ్లే దారిలో డాక్యుమెంటేషన్ పోయినవి దొరికిన వారు ఈ దిగువ చిరునామాకి గాని చిలకలపూడి పోలీస్ స్టేషన్ గాని తెలియపరచగలరు తగిన బహుమతి ఇవ్వబడును.

**జే శ్రీనివాస్**
డోర్ నెంబర్ 14-133, 3 కోనేరు
మహేంద్ర పురం కాలనీ విజయవాడ.
సెల్ నెంబర్ 9030038 788


# మతతత్వ పార్టీలను ఓడించండి

**విశాలాంధ్ర-గన్నవరం :** మతతత్వ పార్టీ బీజేపీ దాని మిత్రపక్షాలు టీడీపీ, వైఎస్సార్‌సీపీ పార్టీలను ఓడించాలని సీపీఎం నాయకులు మధు అన్నారు. సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు బలపర్చిన సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు నామినేషన్ సందర్భంగా మంగళవారం సభ ఏర్పాటు చేశారు. గన్నవరంలో సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు కోలాహలంగా నామినేషన్ వేశారు. వందలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు, జెండాలు చేతబూని జాతీయ రహదారిపై కథం తొక్కారు. చింతపల్లి పాపారావు భవనం వద్ద ప్రారంభమైన ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్, శాంతి థియేటర్ సెంటర్, బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ నుంచి అప్సర సెంటర్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ సెంటర్కు చేరింది. ప్రజా నాట్యమండలి కళాకారులు డప్పు కళాకారులు తమ విన్యాసాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నార్ల వెంకటేస్వశరవు, సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరవు, పెద్దు వెంకటరత్నం కాట్రగడ్డ రామ చంద్ర జోషి, సీపీఎం రాష్ట్ర నాయకులు పి.మధు, వి.ఉమామహేశ్వర రావు, వై.వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు ఆర్. రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, గన్నవరం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పేర్ని కిట్టు నామినేషన్

**విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ :** మచిలీపట్నం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగాపేర్నివాకాసాయి కృష్ణమూర్తి పార్టీ అభిమానుల కార్యకర్తల కోలాహలం మధ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత గొడుగుపేట లోని శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, అక్కడి నుండి బయలుదేరి కోనేరుసెంటర్, బస్టాండ్, లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా భారీ ఊరేగింపుతో మచిలీపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారిణి బందరు ఆర్డిఓ వాణి కు తన నామినేషన్ పత్రాలు అందించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## భారీ జనసందోహం నడుమ వెనిగండ్ల ...

**విశాలాంధ్ర - గుడివాడ :** కని వీని ఎరుగని రీతిలో ఊహించని విధం గా ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు నడుమ గుడివాడ చరిత్రలో నిలిచిపోయేలా జనసేన, బిజెపి కూటమి బలపర్చిని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము నామినేషన్ అట్టహాసంగా జరిగింది. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని వెనిగండ్ల స్వగృహము వద్ద వెనిగండ్ల రాము తన నామినేషన్ ర్యాలీను ప్రారంభించారు. అభిమానులు అలంకరించిన వాహనంపై ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), బిజెపి జిల్లా అధ్యక్షుదు గుత్తికొండ శ్రీరాజబాబు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, లతో కలిసి గతంలో అన్న నందమూరి రామరావు గతంలో ఎన్నికల సమయంలో ఉపయోగించే ఖాకీ వస్తులతో వెనిగండ్ల రాము ప్రజావందనం, నృత్యం చేస్తూ ర్యాలీగా సాగారు. తొలుత అయన స్వగృహం వద్ద సర్వమత ప్రార్థనలు చేసారు. అనతరం వద్ద నుండి బయలుదేరిన ర్యాలీ బైపాస్‌రోడ్డు, ఏలూరురోడ్డు, నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్, మెయిన్‌రోడ్, వాసవీచౌక్, బస్టాండ్, మీదుగా ఆర్.డి.ఓ. కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారిణి పద్మావతికు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను టిడిపి అభ్యర్థి వెనిగండ్ల అందజేశారు.

### బీఎస్పీ అభ్యర్థి ....

**విశాలాంధ్ర అవనిగడ్డ :** బీఎస్పీ పార్టీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా గుంటూరు నాగేశ్వరరావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి మంగళ వారం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మే నెల 13 వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఎస్‌పి పార్టీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేస్తున్నాని, ఓటరు మహాశయులందరూ ఒక్కసారి ఆలోచన చేసి ఏనుగు గుర్తుపై ఓటు వేసి అఖండ మేజారిటీ చేకూర్చాలని కోరారు. నియోజకవర్గ సమస్యలపై తనకు ప్రత్యే అవగాహన ఉందని, సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల చుట్టూ తిరుగుతున్న రాజకీయం?

**విశాలాంధ్ర-కూచిపూడి :** ఈ ఏడాది మే నెలలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజకీయం ఓటర్లతోపాటు వాలంటీర్ల చుట్టూ కూడా తిరుగుతోంది. ఇది బహిరంగంగా పేర్కొనకపోయినా ప్రతి ఒక్క నేత వీరిపైనే దృష్టిసారించారన్నది నగ్న సత్యం. ఎన్డీఏ కూటమి నాయకుల అనుచిత వ్యాఖ్యలతో ఆగ్రహించిన వాలంటీర్ల లోకం రాజీనామాలకు సమయుతమైంది. కొంతమంది రాజీనామాలు చేసి మండల పరిషత్ అధికారికి సైతం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు కొందరు వాలంటీర్లు రాజీనామాలను అంగీకరిస్తే వద్దంటూ న్యాయస్థానాలను ఆశ్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే సమయంలో అధికార పార్టీ నాయకులు కొంతమంది ఎక్కడికక్కడ సమావేశాలు ఏర్పాటు చేసి వాలంటీర్లనురాజీనామాలు చేయమనిఆదేశిస్తున్నట్లుతాజా సమాచారం. రాజీనామాలు చేసి క్యాంపులలో పాల్గొని పార్టీ గెలుపు కృషి చేయాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో ఈసారి ఎన్నికలు ఓటర్ల చుట్టూ కాదు వాలంటీర్ల చుట్టూనే తిరుగుతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ దశలో ఇటీవల రాజీనామా చేసిన వారు కాకుండా మే ఫస్ట్ తారీకు ఎంతమంది రాజీనామా చేస్తార నేది వేచి చూడాల్సిందే??. అయితే ఎవరైనా చేసినట్టు తెలిస్తే మనం చేద్దామని పలువురు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. చివరికి ఈ రాజీనామాలపర్వం రాజుగారుపాలు సంతాన తయారవుతుందేమోనని పలువురు భావిస్తున్నారు.

## కోలాహలంగా నామినేషన్లు

**విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం:** కృష్ణాజిల్లాలో 5వ రోజు నామినేషన్ల జోరు పెరిగింది. మంగళవారం మొత్తం 28 నామినేషన్లు దాఖలు కాగా, మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి వల్లభనేని అనుదీప్ జనసేన పార్టీ అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్లు, ఆదోతు తులసీరామ్ తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరఫున 2 సెట్లు నామినేషన్, సింహాద్రి రామ్ చరణ్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, అంబళ్ళ రాజ్ కుమార్, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, వల్లభనేని నాగ పవన్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. గన్నవరం అసెంబ్లీ స్థానానికి షేక్ చాన్ బాషా, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సింహాద్రి రాఘవేంద్రరావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, అజయ్ పైల, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు, తెల్లాకుల వెంకట లక్ష్మణ స్వామి, సిపిఐ ( ఎం) పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, అరుణ కుమారి ప్రత్తిపాటి, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, కళ్ళం వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎం) పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, గుడివాడ అసెంబ్లీ స్థానానికి రాము వెనిగండ్ల, టిడిపి తరఫున ఒక సెట్ నామినేషన్, పెడన అసెంబ్లీ స్థానానికి సబ్బిశెట్టి రేవతిదేవి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఒక సెట్ నామినేషన్, మచిలీపట్నం అసెంబ్లీ స్థానానికి పేర్ని వాకా సాయి కృష్ణ మూర్తి(కిట్టు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 3 సెట్ల నామినేషన్లు, ఈడే భాస్కరరావు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, ఆదోతు తులసీరామ్ తెలుగు రాజాధికార సమితి పార్టీ తరఫున 2 సెట్ల నామినేషన్లు, సునీల్ బాబు కోటప్రోలు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, అవనిగడ్డ అసెంబ్లీ స్థానానికి ముంగర వెంకట నాంచారయ్య, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఒక సెట్ నామినేషన్, నాగేశ్వరరావు గుంటూరు, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, గిరిధర్ నాయుడు నాదెళ్ల, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పామర్రు అసెంబ్లీ స్థానానికి మంగం రాజ మనోహర్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఒక సెట్ నామినేషన్, పెనమలూరు అసెంబ్లీ స్థానానికి శశిధర్ మరీదు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

## పెడసనగల్లు పాలసొసైటీలో రూ.1,28,149 బోనస్ పంపిణీ

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ మండలంలోని పెడసనగల్లు పాలసొసైటీలో మంగళవారం మూడో విడతగా పాడి రైతులకు ప్రోత్సాహక బోనస్ గా.రూ.1, 28,149 లను పంపిణీ చేశారు. గత ఏడాది డిసెంబరు ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు నాలుగు నెలల కాలానికి రూపాయి పది పైసలు చొప్పున కృష్ణ మిల్క్ యూనియన్ అందించిన బోనస్ను 60 మంది సభ్యులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పామర్రు పాలసీదల కేంద్రం మేనేజర్ చిత్తూరు దామోదర్ కృష్ణ గోపీనాథ్ పాల్గొని రైతులకు అందజేశారు. ఈ బోనస్ లో అధిక మొత్తం తీసుకున్న రైతులు పి కోటేశ్వరరావు 24663 రూపాయలు, ఈ దుర్గాప్రసాద్ 5460 రూపాయలు, టీ పోతురాజు 5034 రూపాయలు తీసుకోగా వారిని మేనేజర్ అభినందించారు. పాలకేంద్రం అధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రూట్.సూపర్వైజర్ కైలా రమేష్ బాబు, నూతన కార్యదర్శి జే శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు,పాడి రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలకు తూట్లు

**విశాలాంధ్ర-చల్లపల్లి :** ఎన్నికల నిబంధనలకు వైసీపీ తూట్లు పొడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హోర్డింగులకు వైసీపీ సిద్ధం ఫ్లెక్సీలు కట్టడం అధికారులకు తలనొప్పిగా మారింది. చల్లపల్లి బస్టాండ్ సెంటర్లోని పబ్లిసిటీ హోర్డింగ్కు వైసీపీ సిద్ధం బ్యానర్ను ఏర్పాటుచేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పివి. మాధవేంద్రరావు సిబ్బంది చేత బ్యానర్ను తొలగింపచేశారు. గతంలోనూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన సెంటర్లో రాత్రికి రాత్రే హోర్డింగ్కు సిద్ధం బ్యానర్ను ఏర్పాటుచేయగా అధికారులు తొలగించిన విషయం తెలిసిందే. భారీ హోర్డింగులకు ఏర్పాటుచేసిన పెద్ద బ్యానర్లు తొలగించటం సిబ్బందికి కష్టతరంగా మారింది.

## భవజ్ఞ సాయికి సన్మానం

**విశాలాంధ్ర-చల్లపల్లి :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన కె.భవజ్ఞ సాయిని టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూలు విద్యార్థిని భవజ్ఞ సాయి 597 మార్కులు సాధించి చల్లపల్లి మండలంలో ప్రథమ స్థానంలో నిలవటంతోపాటు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థిని భవజ్ఞ సాయిని, ప్రిన్సిపాల్ జి. మదుసూధనరావులను వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ను సమర్థవంతంగా నడుపుతున్న మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యాభ్యాసం జరుగుతుండటం, ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషకరమని వారు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**విశాలాంధ్ర-చల్లపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చల్లపల్లి ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నారాయణరావునగర్ ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 107 మంది విద్యార్థుల సంఖ్యతో పాఠశాల జిల్లాలోనే పెద్ద పాఠశాలగా ఉందన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ పాఠశాల హెచ్‌ఎంగా ఉండటం, ఉపాధ్యాయుల అంకితభావం, ఉత్తమ విద్యాబోధనను ప్రశంసించారు. చల్లపల్లి రాజా హైస్కూల్ ఉపాధ్యాయులు రేణుప్రసాద్ వితరణతో ఐదు తరగతుల విద్యార్థులకు విద్యావిషయక అంశాల్లో బహుమతులు అందించారు. వక్కలగడ్డ స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ మట్టా రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కైతేపల్లి దాస్, పీసీ ఛైర్మన్ ఎస్. రాధ, ఉపాధ్యాయులు చంద్రకుమారి, విజయదుర్గ, రాధారాణి, దుర్గాప్రసాద్లు పాల్గొన్నారు. ఐదు తరగతుల విద్యార్థులకు విద్యావిషయక అంశాల్లో బహుమతులు అందించారు.

## ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తప్పిన విద్యార్థులకు రెమిడియల్(ప్రత్యేక శిక్షణ) తరగతులను ప్రారంభించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల ఆదేశాల ప్రకారం సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తంచేయటానికి కోసం ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదశాస్త్రి, తెలుగు అధ్యాపకులు సుధాకర రావు, ఫిజికల్ సైన్స్ అధ్యాపకురాలు మాధవి లత ఈ తరగతిలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వీరికి చదివిన అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి సాయంత్రం పూట పరీక్షలు నిర్వహించి మార్కులు తక్కువ వచ్చిన వారికి మరింత శ్రద్ధ పెట్టేందుకు కృషి సల్పుతున్నారు. అలాగే నిడుమోలులో జిల్లా పరిషత్ ప్లస్ టు హై స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు ఏడాది ఇంటర్మీడియట్ తప్పిన మొదటి సంవత్సరంవిద్యార్థులకు ప్రత్యేకత తరగతులు నిర్వహిస్తున్నారు

## గ్రంథాలయంలో పుస్తక దినోత్సవం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని గ్రేడ్ 1 గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జె ప్రభుదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోస్ట్‌మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ విశ్వేశ్వరరావు, దంత వైద్యులు ఆర్ నాగ శంకరానంద్‌లు పాల్గొని పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించారు. పుస్తక పఠనం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడమే కాక, మేధోశక్తిని కూడా పెంపొందించుకోవచ్చుని ప్రతి రోజు దినపత్రికలు, పుస్తక పఠనం చేయడం ఎంతో అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, డిఎస్‌సి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఉపాధి పనులు

**విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం:** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద అర్హత గల ప్రతి కుటుంబానికి పనులు కల్పించి, వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్యల ఏర్పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులు, ఉపాధి హామీ పథకం కింద పనుల కల్పన అంశాలపై జరిపిన సమీక్షలో పాల్గొన్న బాలాజీ జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితులు, తాగునీటి చెరువుల నింపే కార్యక్రమం గురించి సీఎస్కు వివరించారు. కాలువల ద్వారా నీరు విడుదల చేయడం ద్వారా జిల్లాలో దాదాపు తాగునీటి చెరువులన్ని నింపేమని, గుడివాడ నందివాడ ప్రాంతంలో కొంతమేర చెరువులు నిండాల్సి ఉందని, ఈ ప్రాంతానికి మరో నాలుగు రోజులు కాలువల ద్వారా నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. కావున జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య లేదన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 2024- 25 సం. ఇప్పటివరకు 14 లక్షల పని దినాలు కల్పించి 46.5% లక్ష్యసాధన జరిగినట్లు తెలిపారు. రోజుకు సరాసరి కూలి రు.261.52 చెల్లిస్తున్నట్లు, ప్రతిరోజు సరాసరి లక్ష మంది వరకు జిల్లాలో పనులకు హాజరవుతున్నట్లు తెలిపారు. తొలుత కలెక్టర్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఉపాధి హామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులు, తాగునీటి చెరువులు నింపే కార్యక్రమం గురించి, ఉపాధి హామీ పథకం కింద పనుల కల్పన గురించి సమీక్షించారు. ఉపాధి హామీ పథకం కింద అర్హత గల ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, మచిలీపట్నం, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, పి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డి ఈ మురళి పాల్గొన్నారు.

## డీఎస్పీ దంపతులకు సన్మానం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** డీఎస్పీ దంపతులను గీతామందిర కమిటీ ఘనంగా సన్మానించారు. గీతామందిరంలో ఈ నెల 19 నుండి మూడు రోజుల పాటు విమాన శిఖరం, జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అవనిగడ్డ డిఎస్‌పీ మురళీ దంపతులను మందిర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ముందుగా పురాతన ఆలయం అయిన లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకుని మురలీధర్ దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం డిఎస్పీ మురలీధర్ దంపతులు నూతన ధ్వజస్తంభానికి, విమాన శిఖరాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిఎస్పీ దంపతులను మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబు నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించగా అర్చకస్వాములు దివి నరసింహామూర్తి, రఘు లు మహాదిశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు.

## పంట సమస్యలపై అవగాహన : శ్రీలత

**విశాలాంధ్ర-ఘంటసాల :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల లో పంట సమస్యలపై ఈనెల 26, 27 తేదీలలో అవగాహన సదస్సు జరుగుతుందని ఈ కార్యక్రమానికి రైతులు వెలుగుగా పాల్గొనాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పి. శ్రీలత రైతులకు . పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, లాం, గుంటూరులో కృష్ణా మండల వ్యవసాయ పరిశోధనా, విస్తరణ సలహా సంఘ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశాలలో కృష్ణా, ఎన్.టి.ఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు మరియు ప్రకాశం జిల్లాల శాస్త్రవేత్తలు, విస్తరణాధికారులు పాల్గొని రాబోయే ఖరీఫ్, రబీ కాలంలలో వివిధ పంటలపైనున్న సమస్యలు, చేపట్టవలసిన పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలపై చర్చిస్తారని తెలియజేశారు. అభ్యుదయ రైతు సోదరులు ఈ సమావేశములలో పాల్గొని పంటలపై తమ అమూల్యమైన సలహాలను అందజేయవలసినదిగా కోరారు.

# అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్ ) : పేదల పక్షపాతి ఎర్రజెండా. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జీ. కోటేశ్వరరావు గెలుపు కోరుతూ మహిళ దళం కలిసి వాడవాడలా జనాన్ని కదిలిస్తున్నారు. మంగళవారం ఉదయం రాజరాజేశ్వరిపేట, సాయంత్రం భవానీపురం హెచ్‌బీ కాలనీలోని ఇంటింటి కి వెళ్లి కంకి కొడవలి గుర్తు పై ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారానికి ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనమత్స దుర్గాభవానీ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండా చరిత్రను పోరాటాల గడ్డపై పునరావృతం చేయడానికి కార్మికులు, కర్షకులు ప్రచారంలో ముందుకు సాగుతున్నారన్నారు. జనంలో చైతన్యం తీసుకొచ్చేలా మహిళ దళం ముందుంటుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హెూల్‌సేల్‌గా అమ్మేస్తుందని దుర్గాభవాని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతు, పేదలకు వ్యతిరేకంగా విధానాలను అనుసరిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పౌరహక్కులను కాపాడుకు నేందుకు ఈ ఎన్నికల్లో బీజేపీ, వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపాలు తుందని అన్నారు. అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యం నిషేదం అంటూ ఉకదంపుడు హామీల గురించి మాట్లాడి.. ప్రస్తుతం ఆ హామీలను పట్టించుకున్న పరిస్థితే లేదని అన్నారు. మద్యం నిషేదం అంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని.. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం విధానంతో విస్మరించారని నిరూపితమయ్యిందన్నారు. అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు. కంకికొడవలి గుర్తు పై ఓటు వేసి కోటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షకార్యద ర్శులు ఓర్సు భారతీ, పంచదర్లా దుర్గాంబ, నగర నాయకులు పీ.రాణి, తమ్మిన దుర్గ, డీ.సీతారామమ్మ, డీ.రమణమ్మ, మూలి ఇందిర, ఎన్.భాగ్యలక్ష్మీ, చింతాడ పార్వతీ, అండిమాని నాగమణి, కొట్టు విజయ లక్ష్మీ, పీ.తవుడమ్మ, వెలంగాని రాణి, అనసూయ, సావిత్రి, భవన సుందరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మోదీపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్నికల ప్రచార సభలలో మతం ప్రస్తావన తీసుకువస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై ఎన్నికల కమిషన్ తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. మోదీ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో సీపీఎం విజయవాడ నగర కార్యాలయం శ్రీశ్రీ భవన్ వద్ద మంగళవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఇటీవల రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలలో నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తే వారు హిందువుల ఆస్తులన్నీ ముస్లింలకు దోచిపెడతారని, చివరకు హిందువుల భార్యల తాళి బొట్లు సహితం ముస్లింలకు దోచిపెడతారని వ్యాఖ్యానించడం జరిగిందన్నారు. దీంతో మోదీ హిందుత్వ ఎజెండా ఏమిటో అర్థమవుతుందన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయవలసిన నరేంద్ర మోదీ వ్యాఖ్యలు లౌకిక వ్యవస్థను తూట్లు పొడిచేటట్లుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మోదీపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమ నిబంధనల ఉల్లంఘన క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, సీపీఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్, కాంగ్రెస్ నాయకులు వి.గురునాథం, ఎస్‌కే.నజీర్, ఎస్‌కే.అన్సారి, సీపీఐ నాయకులు లంకా గోవిందరాజులు, భాను, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలానికి చెందిన సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ నూజివీడు నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గత ఐదేళ్లుగా అధికార వైసీపీ నేతలు చేసిన అరాచక పాలన, వేధింపులకు గురైన కుటుంబాల వ్యథలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో తాను నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. తనతోపాటు పలువురు ఉన్నత విద్యావంతులు, కార్మికులు అధికారపార్టీ వేధింపులు, అక్రమ కేసులతో తీవ్ర అవస్థలకు గురైన విషయాలను తాను ప్రజల ముందు ఉంచనున్నట్లు ఆయన వివరించారు.

# విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

## ఉన్నం కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుంది

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ గంపలగూడెం మండల పార్టీ కార్యదర్శి ఉన్నం సాంబశివ రావు పెద్ద కుమారుడు రమేష్ చౌదరి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. మంగళవారం సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.నాగుల్ మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఉన్నం సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించి కమ్యూనిస్టు పార్టీ తరపున అండగా ఉంటామని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉన్నం సాంబశివరావు కుటుంబా నికి అన్ని వేళలా కమ్యూనిస్టు పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ పశ్చిమ ఏసీపీ మురళికృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు, కేంద్ర బలగాలచే రథం సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి, పూలబావివీధి, రమణయ్య కూల్ డ్రింగ్స్ షాప్, ఆర్ఆర్ అప్పారావు వీధి, అమ్మ హోటల్ నుంచి స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళికృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. యువత వాట్సాప్‌లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ దుర్గశేఖర్‌రెడ్డి, కేంద్ర బలగాలు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## కోర్టు లో సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్ట్ ప్రాంగణం లో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తి ఎ. వి. శేష సాయికి మరియు కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికకి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ కృష్ణా ప్రధాన పట్టణమైన జగ్గయ్యపేట కోర్ట్ కి వివిధ వర్గాల కక్షిదారులు న్యాయం కోసం ఆశ్రయిస్తుంటారు. ప్రస్తుత వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా వారు సేదదీరెందుకు కోర్ట్ వద్ద రేకుల షెడ్ నిర్మాణం కొరకు అనుమతి మంజూరూ జేయవలసినదిగా కోరారు. అదేవిదంగా కక్షిదారులు తరచుగా నందిగామ వెళ్ళవలసిన పరిస్థితులు తలెత్తకుండా జగ్గయ్యపేట జూరీస్డిక్షన్ పెంచవలసినదిగా తదేకంగా సబ్ కోర్ట్ ను మంజూరు చేయవలసినదిగా జగ్గయ్యపేట బార్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో బార్ ప్రెసిడెంట్ అన్నేపాగ సుందరరావు, సెక్రటరీ దామల సంతోష్, ట్రజరర్ మెట్టెల ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, హైకోర్టు న్యాయవాది గండికోట శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపునకై...హోమం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): రాబోయే ఎన్నికల్లో టిడిపి, బిజేపి, జనసేన పార్టీల కూటమి గెలవాలని టిడిపి నాయకురాలు మహమ్మద్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు. స్థానిక 34వ డివిజన్, కేదారేశ్వరపేట, 3వలైన్లో ఆదివారం టిడిపి నాయకురాలు మహ్మద్ విజయలక్ష్మీ ఏర్పాటు చేసిన కూటమి కార్యాల యంలో మంగళవారం చేపట్టిన హెూమంలో ప్రముఖులు గంటా. మాదవ చంగలరావు, ఆడపాల వసంత్ లు పాల్గొని పూజలు చేశారు. ముఖ్యంగా కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి గెలుపును కాంక్షిస్తూ హెూమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మహ్మద్ సుబాని, డివిజన్ నాయకులు జగదీష్, శివ, తేజ, మహ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

నా క్లయింట్ కొప్పురావూరి **సత్యనారాయణ, తండ్రి అనంతరాములు,** డోర్ నెం. 3-1-214/21, ఆర్.టి.సి. డిపో ఎదురుగా, విద్యాధరపురం, విజయవాడ వారి నంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా..

నా క్లయింట్, అతని కుమారుడు **కొప్పురావూరి అవినాష్** వివాహానంతరం అతనితో విడిపోయి ఎవరి వ్యాపారాలు, జీవనం వారు చేసుకొనుచున్నారు. **కొప్పురావూరి అవినాష్**కు నా క్లయింట్‌కు ఎలాంటి సంబంధాలు లేవు. అతని ఆర్థిక లావాదేవీలకు, వ్యాపార లావాదేవీలకు, అతని కార్య కలాపాలకు, చర్యలకు నా క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదు. బాధ్యుడుకాడు, అవేమి అతనిని చట్టపరంగా బైండు చేయజాలవు. అయినను నా క్లయింటును బాధ్యుడిని చేయాలని ప్రయత్నించినచో, అతను తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

**చలసాని అజయ్‌కుమార్, న్యాయవాది**
**సూర్యారావుపేట, విజయవాడ-2.**
**సెల్ : 9848128444**



యూనియన్ బ్యాంక్ Union Bank of India

బంజారా హిల్స్-2 బ్రాంచ్ (11051)
#1 రిలయన్స్ క్లాసిక్ బిఎల్, రోడ్‌నం.1,
బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

**సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు**

టు :
రుణగ్రహీత/లు: ఎం/ఎస్. హరిణి ట్రేడింగ్ కంపెనీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న దాని భాగస్వాములు శ్రీ బుజాగుండ్ల రాజేంద్ర కుమార్, శ్రీ పాశం చెన్నారెడ్డి
నమోదిత కార్యాలయం చిరునామా 1: 11-13-694, ఫ్లాట్ నెం. 587, 2వ అంతస్తు, రోడ్ నెం.4, సాయి నివాస్, గ్రీన్ హిల్ కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ-500035.
చిరునామా 2: ఫ్లాట్ నం.201, శ్రీ కృష్ణ నిలయం, ప్లాట్ నెం. సి-11, సింహపురి కాలనీ, బాచుపల్లి, హైదరాబాద్-500090.
వ్యాపార చిరునామా: షాప్ నెం.7, మైత్రీవనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500073.
గోడౌన్ చిరునామా: గోడౌన్ నం.1, సర్వే నెం. 182, చందుపట్ల, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-508213 వద్ద ఉంది.
భాగస్వాములు/ హామీదారులు/తనఖాదారు: 1. శ్రీ పాశం చెన్నా రెడ్డి తండ్రి పాశం జమలా రెడ్డి (భాగస్వామి), చిరునామా 1- హెచ్.నం. 4-159, వేకులపల్లి, తిరువూరు, ఆంధ్రప్రదేశ్-521227.
చిరునామా 2- హెచ్.నం.42-985/3, ఏపీహెచ్‌బీ కాలనీ, 2వ అంతస్తు, మౌలాలీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500040. చిరునామా 3- 1-9-294/2/ఎ, శ్రీరామ నిలయం, వీధి నెం.7, అడిక్‌మెట్ మెయిన్ రోడ్, విద్యా నగర్, హైదరాబాద్-500044.
2. శ్రీ.బుజాగుండ్ల రాజేంద్ర కుమార్ తండ్రి మహదేవ్ బుజాగుండ్ల (భాగస్వామి), చిరునామా- %ఎ.బీశీ%.3-10-76, రోడ్ నెం.2, రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001.
3. శ్రీ బుజాగుండ్ల రవీందర్ కుమార్ తండ్రి మహదేవ్ బుజాగుండ్ల (హామీదారు), చిరునామా-1: హెచ్.నం.3-10-76, రోడ్ నెం.2, రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001. చిరునామా-2: హెచ్.నం.3/704 మరియు 705 (పాతది) లేదా 3-10-31(కొత్తది), రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001
డియర్ సర్,
మీ రుణఖాతా/లులో బకాయి పడిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ అధీకృత అధికారిగా సైఫాబాద్ రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ శ్రీ శివారెడ్డి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 సెక్షన్ 13(2) కింద మీకు తేదీ: 27-03-2024న మీయొక్క చివరిగా తెలిసిన చిరునామాకు జారీ చేసిన నోటీసు అందజేయబడనందున పేర్కొన్న డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తాపత్రికలో ప్రచురించడం జరిగింది.
మీరు పొందిన పరపతి సౌకర్యాలు/రుణ సౌకర్యాలు 20.03.2024న ఎన్‌పీఏగా వర్గీకరించబడ్డాయి. మీరు రుణ సౌకర్యాలను పొందుతున్నప్పుడు బ్యాంకుకు అనుకూలంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించడం ద్వారా రుణ పత్రాలను అమలు చేశారు.
పరపతి సౌకర్యాలు మరియు హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:
20-03-2024 నాటికి బకాయి మొత్తంలో పొందిన పరపతి సౌకర్యాలు రూ.1,03,58,955.91, బకాయి మొత్తం: రూ.1,05,58,459.11.
హామీగా పెట్టిన ఆస్తులు: బుజాగుండ్ల రాజేంద్రకుమార్ తండ్రి మహదేవ్ బుజాగుండ్ల మరియు శ్రీ బుజాగుండ్ల రవీందర్‌కుమార్ తండ్రి మహదేవ్ బుజాగుండ్లకు చెందినది. తెలంగాణ-506001, వరంగల్, హన్మకొండ, రెడ్డికాలనీ వద్ద హెచ్.నం.3/704&3/705 (పాతది) 3-10-31 (కొత్తది), మొత్తం 355.00 చదరపు గజాల విస్తీర్ణంపై నిర్మించిన నివాసిత భవనం మొత్తంగా. హద్దులు: ఉత్తరం: కె.దాషరత్నం ఇల్లు, దక్షిణం: పి.యెల్లయ్య ఇల్లు, తూర్పు: మున్సిపల్ దారి, పడమర: మున్సిపల్ రోడ్డు.
నోటీసులో పేర్కొన్న నిబంధనల ప్రకారం రుణగ్రహీతగా బుజాగుండ్ల రాజేంద్రకుమార్ & శ్రీ పాశం చెన్నారెడ్డి మరియు హామీదారుగా శ్రీ బుజాగుండ్ల రవీందర్‌కుమార్‌లకు ఈ ప్రచురణ తేదీ నుంచి 60 రోజులలోపు పైన పేర్కొన్న బకాయిలు రూ.1,05,58,459.11లను భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై చార్జీలతో చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనంది. ఆ విధంగా చేయడంలో మీరు విఫలమైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన ఏదైనా హక్కును వినియోగించే అధికారం సెక్యూరిటీ క్రెడిటార్‌గా మేము కలిగియుంటాము. చట్టంలోని సెక్షన్.13 (13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, బ్యాంకు యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తుల అమ్మకం లేదా లావాదేవీలు జరపడం నుంచి మీరు నిరోధించబడ్డారు. హామీగాపెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను దయచేసి గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ద్విచక్రవాహనాలు ఢీ-ఒకరి మృతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : నవాబుపేట క్రాస్‌రోడ్డు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట గ్రామానికి చెందిన చింతా వెంకయ్య, తండ్రి రాఘవయ్య (62) తన బైకుపై ముండ్లపాడు రోడ్డులో కాలువ పక్కన ఉన్న తన సుబాబుల్ పొలం చూడటానికి వెళ్లి తిరిగి నవాబుపేట ఇంటికి అదే బైకుపై వస్తుండగా నవాబుపేట క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి ఆ సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకి వెళ్ళే బుల్లెట్ వాహనం వెనుక నుండి వెంకయ్య బైక్‌ని ఢీకొట్టగా వెంకయ్య బండితో సహా రోడ్డుపై పడ్డాడు. వెంకయ్య బండి కొంతదూరం ఈడ్చుకుని వెళ్ళగా పెట్రోల్ ట్యాంక్ నుండి పెట్రోల్ లీక్ అయ్యి, బండికి మరియు వెంకయ్యకు మంటలు వ్యాపించి వెంకయ్యకు కాలిన గాయాలై వైద్య నిమిత్తం నందిగామ గవర్నమెంటు హాస్పటల్‌కు అక్కడ నుండి మెరుగైన వైద్యం కొరకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో వెంకయ్య మృతి చెందినాడు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుగంచిప్రోలు ఎస్ఐ పి రాంబాబు తెలిపారు.

## వి.అన్నవరం శివారులో భారీగా మద్యం పట్టివేత

విశాలాంధ్ర-వీరులపాడు: వీరులపాడు మండల ఎస్సై మహా లక్ష్ముడు మంగళవారం తెల్లవారు ఝామున తన సిబ్బందితో కలిసి వీరులపాడు మండలం వి. అన్నవరం గ్రామ శివారులో మధిర మండలం చిలుకూరు గ్రామానికి వెళ్ళు రహదారి వద్ద ఆటో లో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 3,840 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు.ఇందునిమిత్తం ఏసీపీ రవికిరణ్, నందిగామ రూరల్ సి ఐ చంద్ర శేఖర్ ఆధ్వర్యం లో వీరులపాడు పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికిరణ్ మాట్లాడుతూ రాయబడిన సమాచారం మేరకు ఏపి 16 టి వి 3101 నెంబరు గల ఆటో లో మద్యం అక్రమ రవాణా చేస్తూ ఇరువురు పట్టుపడగా వారిని విచారించగా చిలుకూరు గ్రామం లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న లగడపాటి శ్రీను మధిర పట్టణం లోని ఎస్ ఎల్ పి వైన్ షాప్ నుండి మద్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. లగడపాటి శ్రీను, వైన్ షాప్ యజమాని పరమేశ్వరరావు పరారీలో ఉన్నట్లు, వారిని పట్టుకొనుటకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తం లో అక్రమ మద్యం పట్టుకున్న ఎస్సై మహా లక్ష్ముడు, సిబ్బందిని ఏసీపీ ప్రత్యేకించి అభినందించారు.

## కొలికపూడికి బీసీ సంఘం వర్గ కూటమి మద్దతు

విశాలాంధ్ర-తిరువూరు: ఎన్డిఏ అభ్యర్థి కోలికపూడి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ లకు వైసిపి చేసిన అభివృద్ధికి సవాలు విసిరారు.సంక్షేమ పథకాలు అందరితో పాటే బీసీలకు కూడా వచ్చాయా అని ప్రశ్నించారు. బీసీలకు ప్రత్యేకంగా పథకాలు అందించగలిగారా .ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు వెనుకబడిన పేద వర్గాలకు గత ప్రభుత్వాలు అందించిన సబ్సిడీ పథకాలు, కార్పొరేషన్ లోన్లు, సబ్ ప్లాన్స్ రద్దు చేసింది మీ ప్రభుత్వం కాదా..ఎస్సీ ఎస్టీ పథకాలు 27, బీసీలకు అందించే 30 పథకాలు రద్దు చేశారు జగన్ ప్రభుత్వంలో అధికంగా నష్టపోయింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలే.1975 అభివృద్ధి పథకం లోని తరగతుల వారు వెనుక పడ్డారని గతంలో బడుగు బలహీన వర్గాల వారికి టిడిపి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేసింది. జగన్మోహన్ రెడ్డి ఒక గంట అధికారంలో ఉన్న అది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు నష్టమే.జగన్ పాలన వలన పేదరికం పెరిగింది, ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు, జీతాలు లేవు, కంపెనీలు రావు,రాజధాని లేదు.జగను బటన్ నొక్కితేనే ప్రజలు బ్రతికే విధంగా తయారు చేశారు.రాష్ట్రం విభజన అనంతరం 42% తెలంగాణ ఉద్యోగులతో పాటు ఆంధ్ర ఉద్యోగులకు ఫిట్మెంట్ చంద్రబాబు ఇచ్చారు. తిరువూరులో బీసీ వర్గా కూటమికి మద్దతు తెలపడం ఆనందదాయకం ఇది అభివృద్ధికి సోపానం అని అన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించేదిలేదని, తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బీ.విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మున్సిపల్ అధికారులు పలు కేసులు నమోదు చేసి నిందితులను మంగళవారం మొబైల్ కోర్టులో కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బీ.విజయ్‌కుమార్‌రెడ్డి ముందు హాజరు పర్చారు. రోడ్లుపై చెత్త వేసినవారిని, మురుగు ప్రవాహానికి ఆటంకం కలిగించిన వారిని, లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిని, రోడ్లుపై పసువులను వదిలే మొత్తం 35 మందిని గుర్తించి సంబంధిత అధికారులు కేసులు నమోదు చేశారు. ప్రతి వారం నిర్వహిస్తోన్న మొబైల్ కోర్టులో భాగంగా ఈనెల 23వ సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించి న్యాయమూర్తి ఆయా కేసులను విచారించి నిందితులపై నేరం రుజువు కావటంతో పలువురిపై రూ.17,010 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఒకసారి జరిమానా విధించాక రెండవ సారి కూడా అదే తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవటంతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-2 డాక్టర్ వీ.రామకోటేశ్వరరావు, శానిటరీ ఇనస్పెక్టర్ శ్రీధర్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## జనరల్ కోచ్‌ల వద్ద ఎకానమీ మీల్స్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ప్రయాణీకులకు నాణ్యమైన, అతితక్కువ ధరతో పరిశుభ్రమైన భోజనాన్ని అందించడానికి, భారతీయ రైల్వేలు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటీసి)తో కలిసి ఎకానమీ మీల్స్‌ను అందుబాటులోకి తీసుకవచ్చారు. విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి స్టేషన్‌లో భోజనాలను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా జనరల్ కోచ్‌లలో సాధారణ,మధ్యతరగతి ప్రయాణికులు ప్రయాణిస్తు ఉంటారు.అటువంటి వారు అధిక ధరలు చెల్లించే అవకాశం ఉండదు.భారతీయ రైల్వే ఈ విషయాలను గమనించి రైలు ప్రయాణీకులకు సరసమైన, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తుంది, ఈ భోజనాలు ప్లాట్‌ఫారమ్‌లపై జనరల్ కోచ్‌ల దగ్గర అందుబాటులో ఉంచారు.వేసవిలో ప్రయాణీకుల రద్దీని అంచనా వేస్తూ ముఖ్యంగా జనరల్ కోచ్‌లలో ప్రయాణించే వారికి సరసమైన ధరలో రెండు రకాల భోజనాలు అందించనున్నారు.ఈ భోజన కౌంటర్లు ప్రస్తుతం భారతీయ రైల్వేలలో100కి పైగా స్టేషన్‌ల్లో దాదాపు 150 కౌంటర్లలో పనిచేస్తున్నాయి.దక్షిణ మధ్య రైల్వే ఎకానమీలో 12 స్టేషన్లలో 23 కౌంటర్లు ద్వారా భోజనం అందిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, రేణిగుంట, గుంతకల్, తిరుపతి, రాజమండ్రి, వికారాబాద్, పాకాల, ధోనే, నంద్యాల, పూర్ణ,ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ డివిజన్‌లో విజయవాడ,రాజమండ్రి స్టేషన్ రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లు, జన్ అహార్ యూనిట్లలో భోజనం విక్రయిస్తున్నారు. ఎకానమీ మీల్స్: పాకెట్-ఫ్రెండ్లీ ధర రూ. 20/-,స్నాక్ మీల్స్: తేలికపాటి వాటిని కోరుకునే వారికి రూ. 50/- స్నాక్ మీల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. సులభంగా యాక్సెస్ చేయడానికి, ప్లాట్‌ఫారమ్‌లలో సాధారణ సెకండ్ క్లాస్ (జనరల్) కోచ్‌ల దగ్గర సౌకర్యవంతంగా ఉండే కౌంటర్లలో ఈ భోజనం ,మంచి నీరు అందుబాటులో ఉంచారు. ప్రయాణ సమయంలో సౌలభ్యం, స్థోమతతో పాటు ప్రయాణీకుల ఆహార అవసరాలను తీర్చడం తమ లక్ష్యం అన్నారు.

## జనసేనకు గాజు గ్లాసు గుర్తు రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జనసేన పార్టీకి కేటాయించిన గాజు గ్లాసు గుర్తు రద్దు చేయాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ జలీల్ డిమాండ్ చేస్తున్నాం అన్నారు.మంగళవారం ఆంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం బకెట్ గుర్తును కేటాయించటంతో రాష్ట్రంలో 175 ఎమ్మెల్యేలు 25 ఎంపీలు స్థానాల్లో మా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. జనసేన పార్టీ రాష్ట్రంలో 21 ఎమ్మెల్యే స్థానాలకు మాత్రమే పోటీ చేస్తుంది మాది జాతీయ పార్టీ కావడం వలన కొన్ని రాష్ట్రాల్లో గాజు గ్లాసు గుర్తు కేటాయించారు ఇక్కడ కుడా అదే గుర్త కేటాయించాలని కోరుతున్నామన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి,నాదెండ్ల మనోహర్ నాపై దౌర్జన్యం చేసి తుపాకీతో బెదిరించారని అరోపించారు.ఎన్నికల పోటీ నుంచి పార్టీ అభ్యర్థులను తప్పుకోవాలని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. నామినేషన్లు వేసిన మా అభ్యర్థులకు రక్షణ కరువైంది వారికి రక్షణ కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘంకు లేఖ రాశాము అన్నారు. రాష్ట్రంలో డిజిపి మా అభ్యర్థులకు ఎటువంటి రక్షణ కల్పించడం లేదు మా కార్యాలయాలు ఇళ్లపై దాడులకు పాల్పడు తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో భాజాపాకు 110 లోక్‌సభ సీట్లు, రాష్ట్రంలో వైకాపాకు 10 నుంచి 11 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వస్తాయి అని జోష్యం చెప్పారు. మా పార్టీ తరపు మహిళా అభ్యర్థులకు అధిక శాతం సీట్లు కేటాయించాం అన్నారు. మా అభ్యర్థులకు రక్షణ కల్పించాలి లేకుంటే హైకోర్టు సుప్రీంకోర్టులలో పిటిషన్ వేస్తాం అన్నారు. ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని,అన్ని వర్గాల వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థులు ఆల్గొన్నారు.

## వయోలిన్ విదూషిణి కృష్ణవేణికి సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసురాలు, వయోలిన్ విదూషిణి, ఘంటసాల సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుభట్ల కృష్ణవేణి, ఉప్పులూరి భవాని ప్రసాద్(ఎస్ బి ఐ ఉన్నతోద్యోగి)దంపతులను శ్రీ గణేశ భక్త బృందం ఘనంగా సత్కరించారు. శ్రీ గణేశ భక్త బృందం 41వ సంవత్సరం నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో సంస్థ వ్యవస్థాపకుడు గుడిపాటి శ్రీరామచంద్రదత్తు, నిర్వాహకుడు గుడిపాటి సుధాకర్ లు దంపతులను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపిక నందించి గౌరవించారు. దత్తు, సుధాకర్ లు మాట్లాడుతూ వారసత్వంగా వస్తున్న సంగీత సంపదను పరిరక్షించుకుంటూ గాత్ర సంగీత విద్వాంసురాలిగా, వయోలిన్ విదూషిణిగా ప్రతిష్టాత్మకమైన సభలలో తమ ప్రతిభను చాటుకుంటూ వస్తున్నారన్నారు. వయోలిన్ అధ్యాపకురాలిగా ఘంటసాల సంగీత కళాశాల ప్రిన్సిపాల్ గా కులమతాలకతీతంగా సంగీత విద్యా బోధన చేస్తూ తమ వంతు సేవలందిస్తున్న కృష్ణవేణి దంపతులను సత్కరించుకోవడం ఎంతో సముచితమన్నారు. కృష్ణవేణి దంపతులు మాట్లాడుతూ విద్యార్థులందరూ తాము ఎన్నుకున్న మార్గంలో ఉన్నత స్థానంలో ఉండాలని, రామ తత్వాన్ని గ్రహించి శ్రీరాముని వలె ధర్మానుష్టాన పరులై నైతిక మానవీయ విలువలతో జీవించాలన్నారు.

# అడ్డగోలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు

వైసీపీ ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ వ్యవస్థ పర్యవేక్షకుడు, ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ ద్వారా పంపిన చిత్రం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో అధికారపార్టీ వైసీపీ అడ్డగోలుగా కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతోందంటూ జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్సన్నపేట పట్టణంలో మంగళవారం వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లపై పర్యవేక్షణ అధికారిగా(మండల లెవల్ ఆర్గనైజర్(ఎంఎల్‌ఓ)) పనిచేస్తున్న వ్యక్తి నేరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆరోపించారు. ప్రభుత్వం ద్వారా సీఎఫ్‌ఎంఎస్ విధానంలో ప్రతి నెలా జీతం పొందుతూ, ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్‌ను అధికారులకు అందించకపోవటమే కాక, దాని నుంచి తాను ప్రచారంలో పాల్గొన్న ఫోటోలను పంపుతున్నట్లు వారు ఆరోపిస్తూ కొన్ని చిత్రాలను సామాజిక మాధ్యమాల ద్వారా చూపారు. అతనితోపాటు పంచాయతీలో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్న వారితో జండాలు పట్టించి, తమ ప్రచార కార్యక్రమంలో వినియోగించుకున్నారని ఫోటోలు చూపారు. వీటిని మండలస్థాయి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవటంతో, డివిజన్ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు జనసేన నాయకులు వివరించారు.

ప్రచారంలో పాల్గొన్న విస్సన్నపేట పంచాయతీ ఒప్పంద కార్మికులు


**దస్తావేజులు పోయినవి**

విస్సన్నపేట గ్రామం, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన **నెక్కళపు సుబ్బారావు (తండ్రి పేరు లేటు ఉమామహేశ్వరరావు)** అను నాకు చెందిన సర్వే నెం.**99/2 (య.0.535), 218/1 (య.1.32), 221/2 (య.0.375), 450/2 (య.1.60), 503/4 (య.1.50), 506/1(య.2.34), 506/2 (య.0.95లు)**కు చెందిన దస్తావేజులను తీసుకుని **18-04-2024**వ తేదీన జిరాక్స్ తీసుకునేందుకు వస్తుండగా, మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా ఇవి దొరికితే తెచ్చి ఇచ్చినవారికి తగిన బహుమతి ఇవ్వబడును.

**నెక్కళపు సుబ్బారావు**
**(తండ్రి పేరు లేటు ఉమామహేశ్వరరావు)**
**విస్సన్నపేట గ్రామం, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా**

## అమెజాన్ ఫ్యాషన్ స్ప్రింగ్-సమ్మర్ '24 కలక్షన్స్

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** అమేజాన్ ఫ్యాషన్ స్ప్రింగ్ సమ్మర్' 24 కలక్షన్స్ తో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చినట్లు సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. స్టోర్ లో ప్రముఖ ఫ్యాషన్ మరియు సౌందర్య బ్రాండ్స్ లో 1000ం స్టైల్స్ ఉన్నాయన్నారు. ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిత్వానికి సరిపోయేలా ఫన్ ఫ్లోరల్స్, గ్రాఫిక్ ఎడిట్స్, స్టైలైజ్డ్ బాటమ్స్, వేసవి మిడీస్ నుండి వ్యాయాసమం చేయడానికి అవసరమైనవి, స్ట్రాపీ స్టైల్స్, ఓవర్ సైజ్డ్ ఎడిట్స్ వరకు వివిధ స్టైల్స్ ను అందిస్తోందన్నారు. సమ్మర్ ఆఫ్ లవ్, ఇండీ సమ్మర్, హెరిటేజ్ గెట్ అవే బీచ్ డ్రీమ్, ఎక్స్ ప్లోరర్ క్లబ్, మరియు లాస్ట్ రిసార్ట్ వంటి ఎంపికలతో పూర్తి వేసవి అంతటా స్టేట్మెంట్ చేయండన్నారు. చిక్ కట్స్, బోల్డ్ ఫ్లోరల్స్, ఫిట్ %ఉ% ఫ్లేర్ డ్రెసెస్, మాక్సీ స్కర్ట్స్, వేసవి బ్రాలెట్స్, డెనిమ్ డ్రెసెస్, ఇన్-వోగ్ యాక్సెసరీస్, చిక్ వాచెస్, ట్రెండీ హ్యాండ్ బ్యాగ్స్, కలర్-పాప్ టీ-షర్ట్స్, కాజువల్ షర్ట్స్, ఫ్యాషన్-ఫార్వర్డ్ స్నీకర్స్, ట్రావెల్ మస్ట్-హావ్స్, సుస్థిరమైన స్కిన్ అండ్ హెయిర్ కేర్, రంగుల ఐ పలెట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. టామీ హిల్ ఫిగర్, ఓన్లీ, అల్డో, బిబా, డబ్ల్యూ, వీరో మోడా, మడేమ్, ఔరెలియా,గెస్, కాసియో, వ్యాన్ హ్యుసేన్, లెవీస్, స్కెచర్స్, క్లార్క్స్, ప్యూమా, టైటాన్, రే-బాన్, ర్యాంగ్లర్, ద సోల్డ్ స్టోర్, లెన్స్ కార్ట్, లామెల్, హైడిజైన్, మినిమలిస్ట్, వంటి ప్రముఖ ఫ్యాషన్ మరియు సౌందర్య బ్రాండ్స్ కోసం మీరు షాపింగ్ చేయవచ్చని వివారించారు.

## పదిలో అద్భుతమైన ఫలితాలను సాధించిన శ్రీరామ్ హైస్కూల్

**విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ :** పదవ తరగతి ఫలితాలలో సింగ్ నగర్ ,విజయవాడ లో ఉన్న శ్రీరామ్ హైస్కూల్ అద్భుతమైన ఫలితాలను సొంతం చేసుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ బోని సురేష్ కుమార్, డైరెక్టర్ బోని మాధురి మాట్లాడుతూ 594 మార్కులతో పఠాన్ అజ్మీర్ ఖాన్,593 మార్కులతో డి. లేఖ శ్రీ ముందున్నారని, 580 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 500 కి పైగా 60 మంది విద్యార్థులు సాధించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీరామ్ స్కూల్ విద్యార్థులు 126 మంది పరీక్ష వ్రాయగా 99.06% ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల శ్రద్ధ ఈ ఉత్తమ ఫలితాలకు కారణం అని ప్రిన్సిపాల్ బోని సురేష్ కుమార్ అన్నారు

## అధ్యాపకులకు సత్కారం

**విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం :** ఈ నెల 21న ఆంధ్ర యూనివర్సిటీ వేదికగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పలు ఇంజినీరింగ్ కళాశాలలకు సంబంధించి నైపుణ్యం గల అధ్యాపకులను ఎంపిక చేసి భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సు అవార్డులి తో వైజాగ్ లో సత్కరించటం జరిగింది. దీనికి కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.దుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు..కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అఖిల భారత సాంకేతిక విద్యామండలి ప్రధాన సమన్వయకర్త ఆచార్య బుద్ధా చంద్రశేఖర్,ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా దుర్గా ప్రసాద్ ఈ అవార్డు స్వీకరించారు...ఈ విషయం తెలిసుకున్న కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.జ్ఞాన మణి, రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు దుర్గా ప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు...

## ఆక్వా రైతులకు రూ1.50 పైసలకే విద్యుత్తు

**విశాలాంధ్ర-కృత్తివెన్ను :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్తును రూ.1.50 పైసలకే అందించి ఆదుకుంటామని పెడన కూటమి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ఆక్వా రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన మాట్లం గ్రామంలో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం మొదటిసారి మాట్లం గ్రామంలో ఎన్నికల పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున కాగిత కు ఘన స్వాగతం పలికారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో ఆక్వా రైతులు నష్టాలు ఊబిలో కూరుకు పోయారని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు రూ 1.50 పైసలకే ఆక్వా రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించి ప్రోత్సహించారని వివరించారు. మరలా తమ ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఆక్వా రైతులను ఆదుకుంటామని అన్నారు. సమాజంలో ప్రస్తుత ప్రభుత్వం మూలంగా ఇబ్బంది పడుతున్న అన్ని వర్గాలకు ఆదుకునేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరామకృష్ణ క్షేత్రం పునర్నిర్మాణానికి భారీవిరాళం

**విశాలాంధ్ర-కోడూరు :** మండల పరిధిలోని కోడూరు గ్రామం నందు నూతనంగా పునర్నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రంనకు కోడూరుకు చెందిన వ్యాపారవేత్త పూతబోయిన వెంకట రామారావు-జయలక్ష్మీ దంపతులు, వీరి కుమారుడు లెజండ్స్ సోషల్ సర్వీస్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పూతబోయిన అయ్యప్పస్వామి-ఛరిష్మా దంపతులు వీరి కుమార్తె ఇషాన్వి లు రు2,01,116/-లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఎంత మహిమ గల శివరామకృష్ణ క్షేత్రం నందు గల సోమేశ్వరాలయం భారీ బడ్జెట్‌తో పూర్తి గ్రానెటురాయితో పునర్నిర్మాణం జరుగుతుండటంతో మా వంతు సాయంగా ఈ విరాళాని ఇవ్వటం జరిగింది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు అన్నం వెంకట సుబ్బారావు,బూరగడ్డ హరనాధబాబు, జూపూడి బోసు,బడే భావన్నారాయణ,ఉల్లి రంగారావు,అన్నం శివరామకృష్ణ పాల్గొన్నారు.

## పవన్ విజయాన్ని కోరితూ ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర-కోడూరు :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం పిఠాపురం శాసన సభ స్థానానికి నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆయన విజయాన్ని కోరుకుంటూ మండల జనసేన నాయకులు ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బడే రాజశేఖర్ ఆధ్వర్యంలో 50 కొబ్బరికాయలు కొట్టారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత,లంకే భాస్కరరావు,కోట వెంకట రాంబాబు,పూతబోయిన కరుణకుమార్,పూషడపు భాను, తెలుగుదేశం పార్టీ నాయకులు గుడిశేవ సూర్యనారాయణ,బొలిశెట్టి విఠల్‌రావు,బిజేపి నాయకులు వడుగు నాగబాబు పాల్గొన్నారు.

## సరసమైన ధరల్లో భీమా జ్యువెలర్స్ వజ్రాభరణాల కలెక్షన్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) :** సాంప్రదాయకంగా, సంపన్నుల కోసం ప్రత్యేకించబడిన విలాసవంతమైన వస్తువుగా పరిగణించబడుతున్న వజ్రాలను, భీమా జ్యువెలర్స్ ఇప్పుడు రూ. ఒక లక్ష వరకు ధరతో సరసమైన వజ్రాభరణాలను విడుదల చేయటం ద్వారా ఈ అభిప్రాయాన్ని పునర్నిర్వచిస్తోంది. వజ్రాలను మరింతగా సొంతం చేసుకునేలా విస్తృత ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. వజ్రాలను మరింతగా సొంతం చేసుకునేలా విస్తృత ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ కలెక్షన్ రోజువారీ ధరించే డైమండ్ ఆభరణాల కలెక్షన్ ను పుష్కలంగా అందిస్తుంది. లగ్జరీని అందరికీ అందుబాటులో ఉంచడం ద్వారా, భీమా జ్యువెలర్స్ భారతదేశంలో వజ్రాల కొనుగోలులో కొత్త శకానికి మార్గం సుగమం చేస్తోంది.

## మార్కెట్లోకి సోనీ ఇండియా బ్రావియా థియేటర్ క్వాడ్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** సినిమాటిక్ అనుభవాన్ని పునర్నిర్వచించే అద్భుతమైన ఆడియో సిస్టమ్ బ్రావియా థియేటర్ క్వాడ్‌ను విడుదల చేయటం ద్వారా సోనీ ఇండియా, హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ యొక్క భవిష్యత్తును విడుదల చేసింది. వీక్షకులను వారి ఇష్టమైన చలనచిత్రాలు, టీవీ కార్యక్రమాల లోతుల్లోకి తీసుకెళ్లడానికి రూపొందించబడిన బ్రావియా థియేటర్ క్వాడ్ అసమానమైన శబ్ద నాణ్యతను, ఇమ్మర్షన్‌ను అందించడానికి సొగసైన డిజైన్‌తో అత్యాధునిక సాంకేతికతను మిళితం చేస్తుంది. 360 స్పేషియల్ సౌండ్ మ్యాపింగ్, సౌండ్ ఫీల్డ్ ఆప్టిమైజేషన్, ఐమ్యాక్స్ ఎన్‌హాన్స్‌డ్, డాల్బీ అట్మాస్ అనుకూలత వంటి ఫీచర్‌లతో, వీక్షకులు వారి స్వంత ఇళ్లలో ఆడియోను అనుభవించే విధానంలో విప్లవాత్మక మార్పులకు బ్రావియా థియేటర్ క్వాడ్ హామీ ఇస్తుంది.

## జనసేనకు షాక్ ఇచ్చిన నూకల లక్ష్మయ్య

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీకి షాక్ తగిలింది. జనసేన పార్టీ నుండి వైసిపిలో చేరిన నియోజకవర్గ జనసేన పార్టీ కీలక నేత నూకల లక్ష్మయ్య శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో వైసిపిలోనికి చేరగా వైసిపి కండువాలను సింహాద్రి రమేష్ బాబు, రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావులు మంగళవారం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శీరం వెంకట సత్యనారాయణ, వేముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదు

- గ్రాఫిక్స్‌తో మాయచేసిన చంద్రబాబును 23 సీట్లకు పరిమితం
- సుజనా చౌదరి 'పశ్చిమ'ను సింగపూర్ చేస్తానంటూ కోతలు కోస్తున్నారు
- కోట్లతో ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారు
- నోట్లకు అమ్ముడుపోయేవారు ఇక్కడ ఎవరూ లేరు
- గడపగడపకూ సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్ వైపే జనం
- వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** 'అనుభవజ్ఞుడని గెలిపించిన టీడీపీ చంద్రబాబు.. తన ఐదేళ్ల గ్రాఫిక్స్ చూపించి ప్రజలను మాయచేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు, పోలవరానికి నిధులు ఇవ్వకుండా బీజేపీ మోసం చేసింది. చివరికి కరోనా కష్టకాలంలో టీడీపీ, బీజేపీ నేతలు ఎవరూ రాష్ట్రంలో లేరు. ప్రజలను గాలికొదిలేశారు. ఇప్పుడు ఎన్నికల వేళ వచ్చి కోతలు కోస్తున్నారు. కోట్లు కుమ్మరించి ఓట్లు పొందాలని చూస్తున్నారు. ఈ రెండు పార్టీలకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదు. ఇదే విషయాన్ని ప్రజలు కూడా స్పష్టంగా చెబుతున్నారు..' అని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఆయన మంగళవారం విద్యాధరపురంలోని 31వ డివిజనులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాదాపు అన్ని ఇళ్ల వద్ద ప్రజలు సీఎం వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ పథకాల వల్ల తమకు కలిగిన లబ్ధి పట్ల సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన పాలన సంస్కరణలు, అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికీ మేలు కలిగిందని ప్రజలే చెబుతుండటం సంతోషంగా ఉందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా నిర్దేశించిన సమయంలో కచ్చితంగా అమలు చేశారని చెప్పారు. వలంటీర్లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. కష్టకాలంలో ప్రజలను గాలికొదిలేసి హైదరాబాద్‌లో తలదాచుకున్న చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, వారి ముఠా సభ్యుడు సుజనా చౌదరి వంటివారికి రాష్ట్రంలో ఓట్లు అడిగి హక్కు లేదన్నారు. కులం, మతం, రాజకీయ పార్టీలను చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను తమ గడప వద్దే అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీకి మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని స్పష్టంచేశారు. గతంలో అనుభవజ్ఞుడని చంద్రబాబును ప్రజలు గెలిపిస్తే ఐదేళ్లు గ్రాఫిక్స్ చూపించి మాయచేశారని, రాష్ట్ర సంపదను సుజనాచౌదరి వంటి తన కోటరీకి దోచిపెట్టారని, అందువల్లే 2019 ఎన్నికల్లో టీడీపీని 23 సీట్లకు పరిమితం చేశారని, జనసేన, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. అయినా గుణపాఠం నేర్చుకోకుండా మళ్లీ ఇప్పుడు బీజేపీ ముసుగులో పోటీ చేసేందుకు వచ్చిన పొలిటికల్ టూరిస్టు సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గాన్ని సింగపూర్ చేస్తానని కోతలు కోస్తున్నారని ఎద్దేవాచేశారు. కోట్లు కుమ్మరించి ఓట్లు కొనుగోలు చేయాలనే సుజనాచౌదరి ఆటలు ఇక్కడ సాగవని, ఎవరూ పశ్చిమ నియోజకవర్గంలో అమ్ముడుపోయేవారు లేరన్నారు. స్థానికుడ్కైన తాను నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని, ఎవరికి సమస్య వచ్చినా తన సమస్యగా భావించి చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేస్తానని ఆసిఫ్ చెప్పారు. పొలిటికల్ టూరిస్టులను ఓడించి స్థానికుడన్కైన తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రహమతున్నీసా, దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాత శివాలయం ఛైర్మన్ బొమ్ము మధు, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ షేక్.గౌస్‌మోహిద్దీన్, తదితర నేతలు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి గెలుపునకు కృషి

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** ఎస్సీ వర్గీకరణకై కట్టుబడి ఉన్న ఎన్డీయే కూటమి గెలుపే లక్ష్యంగా మందకృష్ణ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ మండిపడ్డారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం చేస్తున్నామంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి మాదిగలకు తీరని ద్రోహం చేశారన్నారు.రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ సీట్లు 29 ఉండగా అందులో మాలలకు 19,మాదిగలకు 10 కేటాయించి మాదిగలకు ద్రోహం చేశారన్నారు.జగన్ వర్గీకరణకు వ్యతిరేకమా సానుకూలన చెప్పాలని డిమాండ్ చేశారు.వర్గీకరణకు అనుకూలంగా ఉన్న ఎన్డీయే కూటమికి రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు.వైకాపా ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయకుండా మాదిగలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో రాష్ట్రం తరపున కనీసం న్యాయవాదులు కూడా నియమించలేదని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి గెలుపు, జగన్మోహన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈనెల 30న విజయవాడలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంద వెంకటేశ్వరరావు మాది,కోటా దానియేల్ మాదిగ,లింగాల నర్సింహులు మాదిగ,అదూరి నాగమల్లేశ్వరరావు,మందా పిచ్చయ్య, కాంపాటి వెంకటేశ్వరరావు,నూకపోగు ఏసు,మామిడి రాంబాబు, దేవులూరి టోని, చప్పిడి కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపికి షాక్ ఇచ్చిన దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్

**విశాలాంధ్ర అవనిగడ్డ :** నాగాయలంక మండలానికి చెందిన దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిరాటి సాంబశివరావు వైసిపి పార్టీకి షాక్ ఇచ్చి జనసేన పార్టీలో చేరారు. నాగాయలంక మండల పరిధిలోని గణపేశ్వరం గ్రామానికి చెందిన పిరాటి సాంబశివరావు తన మిత్రులతో కలిసి మాజీ ఉపసభాపతి ఎన్డిఎ కూటమి అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బుద్ధప్రసాద్ సమక్షంలో మంగళవారం జనసేన పార్టీలో చేరగా బుద్ధప్రసాద్ వారికి జనసేన కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కుంటు పడిపోయిందని, రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతులకు న్యాయం జరగాలన్నా, చివరి పొలాల వరకు సాగునీరు అందాలన్నా ఎన్.డి.ఎ కూటమి అధికారంలోనికి రావాలని అన్నారు. ఎన్డిఎ కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ గెలుపు కోసం కృషి చేస్తామని రెండు ఓట్లు గాజు గ్లాసు గుర్తుకు వేసేలా ప్రచారం చేస్తామన్నారు. ఆయనతో పాటు మరో 10 మంది జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ కన్వీనర్ బాసు నాంచారయ్య నాయుడు, అవనిగడ్డ జనసేన పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, కోడూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు కురాకుల ప్రసాద్, బడే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ చెస్ కోచింగ్ క్యాంప్

**విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్:** నగరంలోని గ్లోబల్ చేసే అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుంచి సమ్మర్ చేస్ కోచింగ్ క్యాంపులను ప్రారంభించినట్లు అకాడమీ కార్యదర్శి ఎస్కే కాశీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ చెస్ కోచింగ్ క్యాంపులను నగరంలో మూడు చోట్ల నిర్వహించనున్నట్లు తెలిపారు. మొగల్రాజపురంలోని గ్లోబల్ చేసే అకాడమీ, పడమట లోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, గొల్లపూడి వన్ సెంటర్లలో సమ్మర్ చెస్ కోచింగ్ క్యాంపులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపులలో ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. మున్సిపల్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లలో చెస్కోచింగ్ పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఈ శిక్షణ కేంద్రాలలో చెస్ నేర్పించబడుతుందన్నారు. 24వ తేదీ సాయంత్రం ఐదు ఆరు గంటలకు మొగల్రాజపురం లోని గ్లోబల్ చెస్ అకాడమీ కార్యాలయం నందు కోచింగ్ సెంటర్లు ప్రారంభిస్తామని ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

## భక్తులకు దాహార్తి తీర్చిన స్వచ్ఛంద సేవా సంస్థలు

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పుస్కరించుకుని వచ్చే భక్తులకు స్వచ్ఛంద సేవా సంస్థలు దాహార్తిని తీర్చారు. లంకమ్మ అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకుని మంగళవారం జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో వారి దాహార్తి తీర్చేందుకు ప్రధాన కూడలిలోని రామాలయం ఎదురుగా ఆర్యవైశ్య సంఘ నేతలు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టగా జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు స్వచ్ఛందంగా కోర్టు సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేసి భక్తుల దాహార్తి తీర్చారు. లంకమ్మ అమ్మవారి దేవస్థాన ఆవరణలో చైల్డ్‌హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పానకం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా డిఎస్పీ మురళీధర్ దంపతులు పానకంను ప్రారంభించి భక్తులకు అందచేసి మాట్లాడారు. చైల్డ్‌హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ గత 3 సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగకరమైన ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. నేను ఉద్యోగ విరమణ అనంతరం ఈ సంస్థ ద్వారా తనకు చేతనైన సేవా కార్యక్రమాలు చేసేందుకు నేను ఎక్కడ ఉన్నా వీరికి మాత్రం అందుబాటులో ఉంటానని గ్రూప్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ త్రినాథ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, లంకమ్మ అమ్మవారి దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ చెన్నా ప్రసాద్, ఎస్ఐ రమేష్, చైల్డ్‌హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు, సభ్యులు మల్లిఖార్జునరావు, సింహాద్రి రత్నారావు, మోపిదేవి శ్రీనివాసరావు, కమ్మిలి ప్రసాద్, అన్నపరెడ్డి కృష్ణ, దివి లీలా కృష్ణ, దామర్ల ఏడుకొండల పాల్గొన్నారు.

## లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దివిసీమ కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకుని మంగళవారం దివిసీమ నుండే కాక, పలు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలవచ్చి అమ్మవారికి మ్రొక్కుబడులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం భక్తులు ఏ విధమైన డిజె సౌండ్స్ లేకుండా కేవలం డప్పు కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు వారి వారి మ్రొక్కుబడులను చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున అమ్మవారికి ఘట్టంబిందెల మ్రొక్కుబడులు చెల్లించుకోగా, కోళ్ళు, మేక పోతులను సైతం బలివ్వడం జరిగింది. 7 రోజుల పాటు అమ్మవారు గ్రామోత్సవం నిర్వహించుకుని ఆలయానికి చేరే సమయంలో భక్తులు పెద్ద ఎత్తున వీరతాళ్ళు, కత్తులతో కొట్టుకుని వారి వారు అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో సిఐ త్రినాథ్ పర్యవేక్షణలో ఎస్.ఐ రమేష్ ఏ విధమైన అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో 6 వేల మందికి అన్నప్రసాదాలను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయంలో చిన్నారులు సైతం అమ్మవారికి ప్రభలను కట్టి అమ్మవారి మ్రొక్కుబడులను చెల్లించుకున్నారు. వార్షిక జాతరను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో లంకమ్మ అమ్మవారి ప్రతిమను రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్నికల కోడ్ పుణ్యమా అంటూ చడిచప్పుడు లేకుండా ఆలయ అమ్మవారి జాతర మహోత్సవం ముగిసింది.

## జనసేన పార్టీ అధినేత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

- జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు

**విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట:** జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ , జన సేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిసెట్టీ వాసు పైన వైసిపి నేత పోతిన మహేష్ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని జన సేన నేతలు అశోక్ , అనిత హెచ్చరించారు . జన సేన పార్టీ ద్వారా నాయకుడి గా పేరు తెచ్చుకున్న మహేష్ ఇప్పుడు పార్టీ మారి.... రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ అధినేత పైనే విమర్శలు చేయటం హేయమని అన్నారు బందర్ రోడ్డు జన సేన పార్టీ తూర్పు నియోజక వర్గ కార్యాలయం నందు ఆ పార్టీ నేతల మీడియా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జన సేన పార్టీ 7 వ డివిజన్ యువ నేత అశోక్ , జన సేన పొలిటికల్ ఎఫైర్స్ సంయుక్త కార్యదర్శి అనిత లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయ భిక్ష పెట్టక పోతే నేడు పోతిన మహేష్ ఎవరు...? అని ప్రశ్నించారు . నేడు జన సేన పార్టీ వల్ల పేరు తెచ్చుకుని అదే పార్టీ అధినేత పవన్ పై విమర్శలు చేయటం హేయం అని మండిపడ్డారు. నిన్నటి వరకు పవన్ దేవుడు అన్న వ్యక్తి కి ఇప్పుడు అదే వ్యక్తి రాక్షసుడు అయ్యాడా...? అని నిలదీశారు . అదే విధం గా జన సేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిసెట్టి వాసు పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు . చేసిన ఆరోపణలలో ఒక్కటైనా నిరూపించే దమ్ము ఉందా...? అని సవాల్ విసిరారు . పార్టీ తరుపున పని చేస్తూ వ్యక్తిగత స్వార్థం లేకుండా వాసు నిబద్ధత తో పని చేస్తున్నారనీ పేర్కొన్నారు . అవకులు చవాకులు పేలటం మనుకుకోక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు . మట్టా వివేక్ కుమార్, పల్లి దుర్గా ప్రసాద్, ,వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యమ్మ జాతర

**విశాలాంధ్ర-నందిగామ :** నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శర్మ,వేద పండితులు దుర్భాకుల రఘునాథ శర్మ అవధానిఆధ్వర్యంలో శ్రీ సత్యమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు విశేష కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు, పూర్ణాహుతి పూజలు ఘనంగా నిర్వహించారు, సాయంత్రం పూలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి న రథంపై శ్రీ సత్యమ్మ అమ్మవారి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ పవిత్ర కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి నామస్మరణ తో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం.** ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్ అన్నారు. మంగళవారం కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి అయిదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాడని, అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా దెబ్బ తిన్నారని, ఒక్క ఛాన్స్ అని అడిగితే జగన్ రెడ్డిని ప్రజలు నమ్మి ఓటువేసిమోసపోయారని, పేర్ని నాని మంత్రిగా పనిచేసిన నియోజవర్గానికి చేసింది శూన్యం అన్నారు. నియోజవర్గం అభివృద్ధిని ఇది వదిలేసి అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టి అవినీతి సంపాదనతో ప్రజలను కొనుక్కోవాలని చూస్తున్నాడన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ముందు తను ఓడిపోతానని తెలిసి, తట్టుకోలేక కొడుకుని నిలబెట్టి ముఖం చాటేసాడు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేసిన కొల్లు రవీంద్ర నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు,పోర్టు నిర్మాణానికి సరిపోయే భూములను సమీకరించిన ఘనత కొలు రవీంద్రకే దక్కుతుందన్నారు. చంద్రబాబుప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్నలను అందుకున్నాయన్నారు. 50 ఏళ్లకే 4వేల రూపాయల పెన్షన్ ఇంటి వద్దకే పంపిణీ, వాలంటీర్లకు 5000 రూపాయలు నుండి 10000 రూపాయలకు పెంపు, నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పై చేస్తానన్న హామీ, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలంటే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని,24 వ తారీకు జరగబోయే కొల్లు రవీంద్రనామినేషన్ కార్యక్రమానికి భారీ ఎత్తున నియోజకవర్గంలో ఉన్న బీసీలు, యావత్తు ప్రజానీకం తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పాల్గొన్నారు.